స్వయంవరం

(పేజీ తరువాయి)

కలా అనుకోమంటారు! వారం వాకు తెలియక పోతేగా! నువ్వు చెప్పిన కథల్ని, మైమరచి, కి మానలేక, రాగి రంగులో రాజీ... జట్టు...

మానవ గడ్డం... తీక్షణలిఫేషన్స్ మాచిగూడా అలాఅడిగారంటే... అర్థం కాదుకోలేనంత అమాయకుడ్డేరాదు బొట బొట కన్నీరుకార్చాడు శ్రీపతి.

ఆశ్చర్యంగా అతన్నేవే చూసినవ! మీరు మరీ అమాయకులండీ! నిజంగా ఈ కంత్లో మీలాంటి వాళ్ళు బ్రతకలేరు! ప్లీజ్! బాధపడకండి!"...

కొన్నట్లో కన్నీరు దాచు కుంటూ...

మాట్లాడ్డాన్ని చిన్నతనంలోనే మరి పోయాడు. నేను ఒక్కడ్డే మా అమ్మ నాన్నకి సంతానం.

నన్ను పెద్దవాడ్ని చేయాలని బాగా తపించిపోవాలని నాన్నపోయిన దగ్గర్నుంచి మాకున్న ఒకొక్క ఆస్తి అమ్ముతూ బి. ఎ. చదివించింది అమ్మ.

ఫస్ట్‌క్లాస్‌లో నేను పాస్ అయ్యా నని చెప్పేసరికి ఆ ఆనందంలో, ఆ పంతొమ్మిదిలో పిరగడికి నవ్వుతూ... నవ్వుతూ అలాగే అకస్మాత్‌గా గుండె ఆగి చనిపోయింది...

ప్చ్! ఎంత దురదృష్టవంతురాలు. వాసంతి కళ్ళు బాధతో చెమర్చాయ్.

కాదు! అదృష్టవంతురాలు! లేకుంటే అమె పస్తుతతో గడపాల్సి వచ్చేది.

అర్థం చేసుకొని బాధగా సిట్టాడ్చింది వాసంతి.

బి. ఎ. పాసుఅయి ఏంతకాలం అయింది?

మూడు సంవత్సరాలయింది ఎన్నిప్రయత్నాలు చేసినా ఉద్యోగం లభించలేదు. మా అమ్మ మిగిల్చిపోయిన ఆ ఉన్న చిన్న ఇల్లుని అమ్మేసి ఈ ఉద్యోగ అన్వేషణలో ఈ రోజున ఒక్క రూపాయి మిగుల్చుకున్నాను చివరికి.

ఈ బి. ఎ. చదవకుండా ఆ డబ్బుతో ఏ వ్యాపారం చేసినా మా అమ్మని బ్రతికించుకొని ఉండేవాన్ని అన్నాడు శ్రీపతి దారాళంగా కండ్ల నుంచి కన్నీరు కారుస్తూ .....

శ్రీ సహజ సానుభూతితో పైట కొంగుతో అచేతనంగా అతని పళ్ళు తుడిచింది వాసంతి.

నిజమే! ఈ రోజుల్లో ఉద్యోగం కోసం యిలా ఆస్తులు అమ్ముకొని చెదరటాలు కంటె శ్రమించి ఏ వ్యాపారం చేసుకున్నా జీవితాలు సుఖపడతాయి అనది ఆవేశంగా వాసంతి.

మరి ఈ రూపాయి ఖర్చు అయిపోగానే ఏం చేస్తారు! అంది తేరిగి పైట తుడుతూ వేడుకుంటూ వాసంతి.

గిలగిల నవ్వేస్తూ మీరు నాకన్నా మరీ అమాయకుల్లాగా ఉన్నారు. ఈ హైద్రాబాద్‌లో హాస్పిటల్ సాగర్ ఉందనే విషయం మీరు మర్చి పోతున్నారు.

వాసంతికి తన గుండెని పట్టుకొని ఎవరో పిండేస్తున్నట్లు అనిపించి...

అకస్మాత్‌గా అతని చేతిని తన చేతిలోకి తీసుకొని

ప్లీజ్! అటువంటి పనులు చేయనని నాకు ప్రమాణం చెయ్యండి! అంది కళ్ళల్లో నీరు నిలవగా.

అమె అనురాగానికి, అభిమానానికి కరిగిపోయారు శ్రీపతి.

ఎందుకండి! నామీద మీకింత అభిమానం! అప్యాయంగా అమె కళ్ళల్లోకి చూస్తూ అడిగారు శ్రీపతి.

ఖచ్చితం కాదు మీ మంచితనంమీద యింకా ఈ లోకంలో మీలాంటివాళ్ళు ఉన్నారంటేనే ఆశ్చర్యపోవలసిన విషయం!

మీలాంటి వాళ్ళు ఈ లోకంనుంచి కూడా వెళ్ళిపోతే "ధర్మం" దారితప్పిం దన్నమాటే అంది ఆవేశంగా వాసంతి.

అల్‌రైట్! నేను అటువంటి మంచి పనులు చెయ్యను అంటూ అమెచేతిలో చెయ్యి వేసాడు ప్రేమగా.

అతని చేతి వెచ్చదనం తన శరీరం లోకి ప్రాకి గిలిగింతలు పెట్టినట్లయి సిగ్గుపడి అతని చేతినుండి తప్పిస్తూ...

అంతేకాదు. మరి! ఈ రోజునుంచి మీరు మాఇంట్లోనే నాతో పాటు ఉండాలి!

బాగుందండీ. మనకి యింత అనుబంధం పడలేదుకదా! అన్నాడు శ్రీపతి చిలిపిగా అమె కళ్ళల్లోకి చూస్తూ...

అమె చింపిల్లోకి వెచ్చటి నెత్తురు తన్నినట్లయి బుగ్గలుసిగ్గుతో ఎర్ర బడ్డాయి.

"ఆడపిల్లకి అందం సిగ్గులోనే ఉందట"

"ఓహో ఎవరు చెప్పారట"

చూసిన వాళ్లు చెప్పారట"

"ఎవరికి?"

"మీఎదురుగా కూర్చున్న భక్తుడికి" కిలకిలా నవ్వేసింది వాసంతి. చూడండి...

నా పేరు శ్రీపతి అదే అమ్మలెవ్‌పతి!

నా పేరు వాసంతి! మీలాగానే నాకు, అమ్మ, నాన్న ఎవరూ లేరు! ఒక్క అక్క ధనవతి మినహా! అదే నాకు సర్వస్వం. బావ గత సంవత్సరం కారు అక్సిడెంట్‌లో చనిపోయాడు. అక్క మలకపేటలో ఉన్న కాన్వెంట్‌లో టీచర్‌గా జాబ్ చేస్తున్నది. అమెకి ఒకడే కొడుకు. పదిసంవత్సరాలు నేం ఉంటున్నది రాజీనంట్‌లో. మీకు ఉద్యోగం కొరికేదాక మా ఇంట్లోనే ఉండండి!

మరి చెప్పయ్యాక... చిలిపిగా అడిగాడు. పిగ్గుతో రెండు చేతుల్లోను ముఖం దాచుకుంది ప్రక్కకి.

* * *

నిద్ర పోతున్నారా ... తుడిచేత్తో శ్రీపతిని తట్టి లేపుతూ ప్రశ్నించింది వాసంతి.

అవులిస్తూ ఆటునుంచి యిటుతిరిగి "మూడుపూల్ల కాఫీ, టిపిన్, రెండుపూల్ల భోజనం-వచ్చేసరికి సోమరితనం అదే నిద్రాదేవికి బానిసఅయ్యాను"అన్నాడు వాసంతి కళ్ళల్లోకి చూస్తూ శ్రీపతి.

తెలివి తేటలకి సంతోషించి'టీ'బహుమతిగా యిస్తున్నాం స్వీకరించండి! అంది వాసంతి కప్పు అందిస్తూ...

వాసంతి! ఎన్ని జన్మల బంధమో యిలా మనల్ని కలిపింది. దిక్కులేని...

అతని పెదవులని తన లేత చేతి వ్రేళ్లతో మూస్తూ యింకెప్పుడయినా అ మాట అంటే నేనొప్పుకోను!

బుద్ధిగా తలఊపి పెదవులతో అమె వ్రేళ్ళను పట్టుకున్నాడు..

కొంచెం చనువు యిస్తేచాలు! మీ మగవాళ్ళు చేసే పేషాలే యివి! అంది వాసంతి చెయ్యి లాక్కుని అతని నోటికి టీ కప్పు అందిస్తూ గడుసుగా.

ఒక చుక్క త్రాగి గుటకవేసి...

మాచేత ఆ పేషాలు కాయించాలనే గదా! మీరు ఆ చనువు మాకిచ్చేది...

ఛీ! పొండి! అంది కప్పు తిరిగి టీపాయ్ మీద పెట్టి వీపు అతనికేసి పెడుతూ.

అమె వీపు మీద ముఖం ఆన్చుకుని వాసంతి! అన్నాడు మత్తుగా

ఎంత మరీ నిరుద్యోగిని అయి నా అలా టీ ఒక్క గుక్క త్రాగించి తీసేస్తే....

నవ్వు ఆపుకోలేక అతని నోటికి టీ కప్ అందించి...

ఏమండీ! ఈ రోజునుంచి మీరు ఉద్యోగ ప్రయత్నాలు పూర్తిగా మానెయ్యాలి!

పెళ్ళి ప్రయత్నాలు చెయ్యమంటారా...

అక్క మన మ్యారేజికి ఒప్పుకుంది. మీరు బ్రాహ్మలు, మేముక్రైస్తవులం...

వర్ణాంతర వివాహం మనం చేసుకున్నందుకుగాను ప్రభుత్వం కొంతఎలాగూ మనకి డబ్బు యిస్తుంది. అక్క గూడా ఓ రెండువేలు అప్పు యిప్పిస్తానంటున్నది. ఆ మొత్తం డబ్బుతో మనం ప్రభుత్వ సహాయంతో ఓ పరిశ్రమ ప్రారంభిద్దాం...

ఏం! మాట్లాడరు! అంది వాసంతి అతను త్రాగేసిన 'టీ' కప్ అందుకుని క్రిందపెట్టి అతని పెదాలని పైట కొంగుతో తుడుస్తూ...

మనకేలేదు నీరుద్యోగంతో బాధపడే యువతీ యువకులందరు యిలా జట్టు జట్టు పిడిపోయి వర్ణాంతర వివాహాలు చేసుకుని పరిశ్రమలు ప్రారంభించ వచ్చు గదా! యింకా ఈ ఆలోచన మీదుకు కలగలేదు? అని...

అబ్బ! నేను చెప్పేది వినగురిం చండి! ... అంది వాసంతి చిరు కోపంతో.

అల్‌రైట్! చెప్పు! ఏ పరిశ్రమ పెడదాం? మైర్ల ఫ్యాక్టరీనా! షుగర్ ఫ్యాక్టరీనా...

ఛ! మీకంతా వేళాకోళంగా ఉంది అంటూ చివాలున లేచిన వాసంతిని గబాలున చెయ్యి పట్టుకుని తన మీదకు తమకంతో లాక్కున్నాడు శ్రీపతి.

అనుకోని అతని చర్యకు అచేతనంగా అతని మీద బోర్లా పడింది వాసంతి.

గాఢంగా అమె పీవు చుట్టూ చేతులు వేసి దగ్గరకు లాక్కుంటూ, తన గుండెల్లో తలదాచుకున్న వాసంతి యాస్సాన్ని మైమరచిపోయి చూస్తూ...

అమె ఇదలోని పువ్వుల సువాసనను ఆఘ్రాణించి-

చెప్పమరి! అన్నాడు శ్రీపతి.

వాసంతికి ఒళ్ళంతా తేలిపోతున్నట్లని పించింది.

తీయటి అనుభూతి. మైకం, అమెను నిలువునా కమ్మేస్తూ మూగదానిని చేస్తున్నాయి.

అతని పెదచుట్టూ చేతులు లతల్లాగా పెనవేసి

ఏంచెప్పను... అరిది ముద్దుగా... ఇందాకటి నుంచి చెపుతున్నది...ది చెప్పనివ్వకుండా చేసారుగా అం గుడుగా...

నేనేంచేసాను?

"ఇప్పుడు మీరు చేస్తున్నది ఏమిటి?

"ఒంట్లో చల్లగా ఉంది. చెప్పడానికోసం... అంటూ అమె పెదవుల మీద తీయగా ముద్ద పెట్టుకున్నాడు.

తనని తీరని అతీయదనానికి లతలాగా అతడిని అలాగే పెనవేసుకుని ఉండి పోయింది వాసంతి.

నా ఈ జీవితం, నా ఈ బ్రతుకు నీదే వాసంతి! దీని బాగోగులు చూడవలసిన దానివి నీవే! నీకేం కావలసి వచ్చినా నన్ను అడ్డాపించు! అంతేగాని ప్రాధేయ పడకు! అన్నాడు శ్రీపతి, చక్రాల్లాంటి అమె అందమయిన కళ్ళల్లోకి చూస్తూ...

నిజంగానా! అయితే మనం మ్యారేజి కాగానే కోళ్ళ పరిశ్రమ పెడుతున్నాం స్వంతంగా. అక్కాచెల్లెళ్ళు చూసుకుంటాం దగ్గరుండి. మార్కెటింగ్ వ్యవహారాలు అంతా మీద చూసుకోండి! ఓ.కె! అంది వాసంతి అతని జుత్తు నిమురుతూ.

(ఇంకా ఉంది)

విషమపరీక్షలనెదుర్కొన్న సోషలిస్టుపార్టీ

(శివ పేజీ తరువాయి)

హయలో జె. పి. పడిపోయారని లోహియా దుమ్మెత్తిపోశారు. సర్దార్ పటేల్ బలాన్ని పెరగనివ్వకుండా సోషలిస్టుపార్టీని నెహ్రూ ఒక కత్తెరగా ఉపయోగించుకుంటున్నారని నందిం చారు. 1949 లో జరిగిన వార్షిక సమావేశంలో సోషలిస్టుపార్టీ డెమోక్రటిక్ సోషలిజమే తన పార్టీప్రేయసని ప్రకటించింది. 1950లో మదిరాసులో జరిగిన వార్షిక సమావేశంలో పార్టీనాయకుల మధ్య అధికారదాహం బట్టబయలైంది. ఇదంతా గమనించుకుంటూ కూచున్న అచ్యుత పట్వర్ధన్ పార్టీ రాజకీయాల నుండే తప్పుకొన్నారు.

మొదటి సార్వత్రికఎన్నికల్లో సోషలిస్టుపార్టీ ప్రజాస్వామిక రాజకీయ పక్షాలతో పొత్తు కుదుర్చుకొనటానికి సిద్ధ పడింది. కాంగ్రెస్‌పార్టీ నుండి బయట పడిపోయిన ఆచార్య జేబీ కృపలానీ దాస్ కృపలానీ కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ స్థాపించారు. కె. ఎం. పి. పి. సోషలిస్టుపార్టీ కలయికతో ప్రజా సోషలిస్టు పార్టీ ఏర్పడింది. ఈ పార్టీకి కృపలానీ అధ్యక్షుడయ్యారు. ఆశోక మెహతా కార్యదర్శిగానూ ఎన్నికయ్యారు. కానీ ఈపార్టీ కేవలం జె. పి., కృపలానీల సంగమంగానే ఉండి పోయింది. 'మనమిరువురం మన. వర్గ రహిత సమాజాన్ని కాంక్షిస్తున్నాం. ఆర్థిక, రాజకీయ రంగంలో దోపిడీ విధానాన్ని నిరసిస్తున్నాం. సోషలిస్టులు ఈ పార్టీని సోషలిస్టుపార్టీ అని పిలిస్తే మనంసర్వోదయ పార్టీఅంటున్నాం. అని ఆచార్య కృపలానీ జె. పి. నికలుపుకొని ఈపార్టీ గురించి చెప్పనేచెప్పారు. లోహియా మాత్రం కాంగ్రెస్ పార్టీనిదూషించడమే పనిగాపెట్టుకున్నారు.

సర్దార్ పటేల్ మరణానంతరంకూడా కాంగ్రెస్ లోని మితవాద వర్గాన్ని అదుపులోఉంచు కోవటానికి మరికొంత కాలం వరకు వి. ఎస్. వి. యొక్క అవసరం నెహ్రూకి కనిపించింది. 1952లో నెహ్రూ వి.ఎస్.వి. నాయకులైన కృపలానీ. జె. పి., నరేంద్ర దేవ్‌లతో సంభాషణ జరిపారు. వి.ఎస్.పి 14 అంశాలు గల తనపార్టీ ప్రణాళికను చర్చకు పెట్టింది. సమృద్ధాపహరిత వాతావరణంలో యీ చర్చలు జరుగుతుండగా లోహియా అడ్డుకాలుపేసారు. కాంగ్రెస్‌తో మరల పొత్తు కుదుర్చుకోవటం వి. ఎస్. వి. ఆత్మహత్యాసదృశమన్నారు. అప్పటికే దేశరాజకీయాలలో నెహ్రూ తరువాత ద్వితీయస్థానంలో ఉన్న జె. పి. మరింత పెరుగకుండా లోహియా ప్రకటనను నెహ్రూ ఒక కత్తెరగా ఉపయోగించాడో ఏమో కాని వివరయం ఇంతవరకు వెల్లడికానేలేదని'అనిశ్చిత భారతదేశం' అనే గ్రంథంలో ప్రాణ్ చోప్రా పేర్కొన్నారు.

1954 లో పార్టీకి మరొక విషమ పరీక్ష ఎదురైంది. నాడిగ్రామెన్యూల్, కొచ్చిన్(కేరళ) రాష్ట్రంలో తమిళం మాట్లాడే ప్రజలు తమ భాగాన్ని మదరాసులో కలిపివేయాలని ఆందోళనలు చేపట్టగా పట్టణాన్ని పోలీస్ ప్రభుత్వం ఉపయోగించుకుని కాల్పులు జరిపింది. ఈ సందర్భంగా నలుగురు మరణించారు 12 మందికి గాయాలు తగిలాయి. పి.ఎస్.పి. ముఖ్య మంత్రియైన పట్టం థాణు పిళ్ళై అనుమతి లేకుండా ప్రజలపై కాల్పులు జరిపించడాని నిరసన తెలుపుతూ లోహియా అతని రాజీనామా కోరినారు. అందుకు పట్టం తిరస్కరించారు. ఈవివాదాన్ని పరిష్కరించటానికై పార్టీ ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. పట్టం చర్యను సమర్థిస్తూ 108 వోట్లురాగా లోహియాకు 217 వోట్లు వచ్చాయి. సోషలిస్టు పార్టీ సారథ్యంలో మొట్టమొదటిసారి ఏర్పడిన మంత్రివర్గం ప్రజల ప్రాణాలు బలిగొనడం సహించలేని నేరమని పార్టీ అధ్యక్షుడైన కృపలానీ పట్టం చర్యను ఆక్షేపించారు. పట్టం మంత్రివర్గానికి వి.ఎస్.పి. తన మద్దతును ఉపసంహరించుకొంది. ఫలితంగా పట్టం రాజీనామా చేయక తప్పలేదు.

అవడి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సోషలిస్టు సమాజస్థాపనే తన ధ్యేయమని ప్రకటించగానే వి.ఎస్.వి. కాంగ్రెస్‌లో చేరిపోవడం ఉత్తమ చర్యకాగలదని ఆశోక మెహతా అభిప్రాయ పడ్డారు. ఆయన వాదనను బొంబాయి గ్రూపు బలపరచగా లోహియా ఖండించారు. ఆశోక మెహతా అభిప్రాయాన్ని బలపరిచినందుకు లోహియా అనుచరుడైన మధులిమాయే బొంబాయి గ్రూపును తీవ్రంగా మందలించాడు అతని యీ చర్యకు బొంబాయి గ్రూపు మధులిమాయేను పార్టీ నుండి సస్పెండ్ చేయించింది. ఉత్తర ప్రదేశ్ పార్టీ వ్యవహారాలను కల్లోలిత పరుస్తున్నారని చెప్పి లోహియానికూడా పార్టీ సస్పెండ్ చేసింది. వి.ఎస్.పి. నుండి బహిష్కరించబడ్డ లోహియా పాత సోషలిస్టు పార్టీని పునరుద్ధరించారు. ఈ చర్యతో వి.ఎస్.పి. బలహీనపడి పోయింది. పార్టీ అంతః కలహాలతో వినిగెత్తి పోయిన జె.పి. 1954లో సోషలిస్టు పార్టీలోని అన్నిపదవులను పరిత్యజించారు. కొన్నేళ్లు సోషలిస్టు పార్టీలోని ఇరువర్గాలని ఏకపరచాలని ప్రయత్నించి విఫలుడైనారు. చివరికి 1957లో సోషలిస్టు పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి రాజీనామా ఇచ్చారు.

1962 లో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఆశోక మెహతా వి.ఎస్.పి. ని కాంగ్రెసు పార్టీలోనైనా, లేదా లోహియా సోషలిస్టు పార్టీలోనైనా చేరిపోవలసిందని సలహాఇచ్చారు. కానీ ఆయన సలహాని కార్యవర్గం ఆమోదించలేదు. దానిపై ఆశోక మెహతా వి.ఎస్.పి. కి రాజీనామాయిచ్చి ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్ష పదవిని చేపట్టారు.

జె.పి. ఆశోక మెహతాల రాజీనామాలతో వి.ఎస్.పి.కి సమర్థుల నాయకత్వం కొరవడింది. లోహియా అన సోషలిస్టు పార్టీని 1964లో చేపడుతూ వి. ఎస్. పి. లో పరిపరరని సంయుక్త సోషలిస్టు పార్టీ రూపొందించారు. కానీ అంతకలయిక తక్కువకాలేదు నిరంతరం దారుణమైన ఖండన్లు, హర్తాళ్లు జరిపి దేశవ్యాప్తంగా అశాంతి జ్వాలలు రేపడమే ఈపార్టీ కర్తవ్యమై పోయింది. కమ్యూనిస్టేతర ప్రతిపక్ష నాయకులలో లోహియా అంతటి తీవ్రవాది మరొకడు మనదేశంలో కనిపించరు. నెహ్రూపై అతడు చేసే దురుక్తులు అంటి మీర్చలు లోహియా స్థానాన్ని ఎంతమాత్రం పెంచలేక పోయింది. కాంగ్రెసును ఓడించటానికి విపక్ష కమ్యూనిస్టేతర ప్రతిపక్షాలతో వీరు చేతులు కలిపారు.

వి.ఎస్.పి. స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కోరుతున్నది. పాకిస్తాన్, చైనాల విషయంలో తీవ్రధోరణి వహించాలంటున్నది. చైనా ఆక్రమించుకొన్న భూభాగాలను తిరిగి రాబట్టుకోవాలని వాదిస్తున్న ఇతర దేశాలతో సైనిక ఒడంబడికలను నిరాకరిస్తున్నది. చైనా దురాక్రమణ విధానాన్ని ఎదుర్కొనటానికి ఆసియా దేశాలతో మిత్ర సంబంధాలను పెట్టుకోవాలంటున్నది. ఆర్థికరంగంలో పరాణాళికా బద్ధమైన అభివృద్ధి అవికార పరికేంద్రీకరణ మున్నగు అంశాలపై, దీని విధానం కాంగ్రెస్ పార్టీ మైత్రదుడలోనే ఉన్నది. ఖరీమిల్లులనుకూడా జాతీయం చెయ్యాలంటున్నది. భూమిపన్ని రద్దుపరచి అగ్రి కల్చరల్ ఇన్‌కంటాక్సు ప్రవేశపెట్టి రైతులకు గిట్టుబాటైన ధరలు లభించాలని అభిప్రాయ పడుతున్నది. విదేశ వస్త్రదేదిదుస్తులు, పదార్థాలు, యంత్రపరికరాలు, ధనం, ఆహారపదార్థాలు మిన్నగనున్న వన్నికి రావలసున్నది. ఒకప్పుడు పాకిస్తాన్‌లో కన్ఫెడరేషన్ ఏర్పాటు చేసుకోవాలన్నది. కానీ అది ఎలా సాధ్యమవుతుందో చెప్పలేదు. చిల్లర మొల్లర పార్టీలన్నీ కలసి ఏకపక్షంగా ఏర్పడినప్పుడే కాంగ్రెస్‌తో పోరాడటానికి వీలవుతుందని ఆచార్య మామిడిపూడి వెంకట రంగయ్య ఏనాడో చెప్పినారు. 1977 ఎన్నికల్లో కాంగ్రెసును ప్రతిపక్షపరచటానికి ఏర్పడిన జనతా పార్టీలో సోషలిస్టు పార్టీ ఒక భాగమైపోయింది.

లోకసభ ఎన్నికల్లో వి.ఎస్.పి.కి 1952 లో 12, 1957లో 19, 1962 లో 12, 1967 లో 23, స్థానాలొచ్చాయి. సోషలిస్టు పార్టీతో ఇప్పుడిలాంటి సంబంధం లేకపోయినా ఆ పార్టీ పేరువినగానే నాటికీ, నేటికీ జ్ఞాపకం వచ్చే వ్యక్తి జయప్రకాశ్ నారాయణ్.

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ చిత్త వైద్యం!
హస్తసాముద్రిక యోగం అంగము జన్మత్రి అమరం కలమంతం లసంతత్వము, శుద్ధనష్టము, సపుంసకత్వము, పాలియా, చర్మవ్యాధులు, తోస్టు ద్వారా కూడా వైద్యంచేయబడును. వరిజిటివము(బుద్ధి), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా, రంధ్ర.
బాదేవర, వి.వి.531, [illegible] సమీప వర్తకేంద్రం. అంగ: 9-4, శనివారం క్లినిక్, హైదరాబాద్-17.

ఏజంట్లం కావలెను
మా ప్రొడక్టు సిల్కు, రాజస్ కాస్మెట్లు మరియు బెడ్‌షీట్లకు ఆర్డర్లను చేకరించుటకు కమిషన్ ఏజంట్లు కావలెను. ఉచిత వివరాలకు వ్రాయగలరు. శ్రీ గంగాధరన్ సెల్స్ కార్పొరేషన్, పోస్టుబాక్స్ నెం. 78, భవాని-638412. ఎదురా ఈ రోడ్
(ఆర్-7108)

కావలెను
స్వంత పైకిస్కు కల్గిన అనుభవజ్ఞులైన పోస్టరు బాయిలు కావలెను.
ఇజ్రా పబ్లిక్, వినాయకరావు బిల్డింగ్, మోజంజాహి మార్కెట్, హైదరాబాదు వద్ద ఉదయం 11.00 మరియు 1.00 గంట మధ్య స్వయంగా హాజరుకాండి.
(IZRA)

Kleenoil
Creative Unit-2596 • Tel.

బ్రతుకు తెరువు

(శివ పేజీ తరువాయి)

తన గుడిసెలో ఇంత నీళ్ళులేవు. చిల్లిఖుండలో పావుభాగానికి మాత్రం ఉన్నాయి.

అందరివైపు చూసాడు.

ఎవ్వరూ కదిలేసూచన కనబడ్డేదు.

చివరకు ధైర్యంచేసి ఒకరిద్దరిని అడిగి చూసాడు. "మాకే లేవు. ఉన్న ఒక్కచిందెడు పీకిస్తే మేమేం కాగాలి! మళ్ళీ రేపొద్దున దాకా ఈ పేటలో నీళ్ళు రావని నీకు తెలీదా!" కసురుతున్నారు వాళ్ళు.

యాదగిరి గుడ్లప్పగించి అలాగే చూస్తున్నాడు.

అవ్యక్తి ఇంకా అరుస్తూ బాధ పడుతున్నాడు.

యాదగిరిలో ఇక సహనం తచ్చింది.

'ఓ ఇల్లల్లో నీళ్లు లెవ్వా! తెండ్రి. తుణ్ణి ఇక్కడే సంపుతరా' గొంతెత్తి అరిచాడు.

మిట్ట మధ్యాహ్నం శూన్యంలో ఐక్యమైందా అరుపు.

అందరు ఘనీభూతిగ నవ్వుతున్నారు.

యాదగిరికి గుండెల్లో పంటపుట్టింది.

అతనిలో మానవత్వం రగిలింది.

గుడిసెలోకి పరుగుతీసి చిల్లిఖుండ చేతికి తీసుకున్నాడు. 'నాకు లేకున్న వరవలే. తాడు బతకాలె' అంటూ అన్ని నీళ్ళు అతనిమీద పోసాడు.

ఖర్మ బాలినప్పుడు సమస్యలు తెగినట్టు, ఈసారి అతని అదృష్టం తగ్గింది. కాళ్ళు చేతులు కొట్టుకోవడం ఆగింది.

యాదగిరి మెల్లిగా లేవదీసాడతన్ని.

అతడు రెండు చేతులెత్తి నమస్కరించాడు.

యాదగిరి కళ్ళల్లో మెరుపు తళుక్కుమంది.

అతని హృదయం ఆనందంతో నృత్యం చేసింది.

రోడ్డుమీది వ్యక్తి చుట్టూ చూసి చేయి దాపాడు.

అదిచూసి ఎక్కడివాళ్లక్కడ తారుతున్నారు,

ముగ్గురమ్మాయిలూ కాదు స్టార్టుచేసి వెళ్ళిపోయారు, వారిముందు మంచే. యాదగిరి చిల్లరడబ్బులు జేబులోంచితీసి అతని చేతిలో పోసాడు.

అతను ఆకలిగా ఉన్నట్టు పొట్ట చూపిస్తూ 'ఐస్వ' అన్నాడు. యాదగిరి లోపలికి వెళ్ళి తనకోసం ఉంచిన అతిథం తెచ్చి అతని కడుపు నింపాడు.

అతను తినేసి యాదగిరికి దండంపెట్టి వెళ్ళిపోయాడు.

యాదగిరి తృప్తిగా గుడిసెలోకి వెళ్ళాడు.

ఒకవ్యక్తి ప్రాణాలు నిలబెట్టినందుకు అతని మనసెంతో హాయిగా ఉంది. 'పైనఉన్న ఆ గొప్పోళ్ళకంటే జానే నయంకదూ' అనుకుని మురిసిపోయాడు.

సంతోషంగా ముసల్దాని దగ్గిర కెళ్ళాడు. తానుచేసిన పని ఆమెకి చెబుదామని.

ముసల్ది చాల ఆయాసపడుతోంది.

గుండె ఎగిసి ఎగిసి పడుతోంది.

'అమ్మా' పిలాడు యాదగిరి.

మూలుగు మొదలైంది ముసల్దానికి.

యాదగిరి గుండె దడదడ లాడింది.

'అమ్మా' మళ్ళీపిల్చాడు.

కొద్దిగా కళ్ళు తెరిచింది.

'దాహం' అన్నట్టు సైగచేసింది.

యాదగిరి కొయ్యదారి పోయాడు.

'నీల్లెక్కడున్నయ్! లెవ్వు' తనలో తానుగా గొణుకున్నాడు.

తన గుడిసెలో ఒక్కచుక్కకూడ లేవు.

'అచ్చివొస్తే మంచిగుండె. ఎవర్తా నన్నా జర నీల్లు తెమ్మ' వ్యగతంగా అన్నాడు.

'అమ్మా ఏందిరా'

'నీల్లు' మళ్ళీ అడిగింది.

'తెస్తనుండు' అంటూ గ్లాసుతీసికొని యాదగిరి బయటకు పరిగెత్తాడు.

చుట్టుప్రక్కల నాలుగైదు చోట్ల అడిగాడు. అందరు వింతగా చూసారు.

యాదగిరి పరిస్థితి వివరించాడు. ఎవ్వరూ వినిపించుకోలేదు.

'ఉన్నవీళ్ళు పెద్ద దానకర్ణులిలా పోసాడు. ఇప్పుడొచ్చి ఇలా అడుగుతున్నాడు.'అని విసుక్కున్నారువాళ్ళు. కాని అతని గ్లాసు మాత్రం నిండలేదు.

యాదగిరివిడుస్తూ గుడిసెలోకి నడుగుతీసాడు.

ముసల్దానికి ఆయాసం ఎక్కువైంది. అతని కాళ్ళు చేతులు ఆడడంలేదు. స్తంభించి పోయాడు.

'కొ...డ...కొ...లీల్లు' ముసల్దాని గొంతు గుండెని చీల్చింది.

'అమ్మా, ఏడికెల్లి తేను! ఎవ్వరిస్త లేదు'

ముసల్ది ఏదో అనబోయింది.

నోరు పెగల్లేదు.

కొద్దినేపు రొప్పుతూ మౌనంగా ఊరకుంది.

'లీ...ల్లు... లీ...ల్లు' తుసారి భారంగావస్తున్నాయి ముసల్దానిలోల్లోంచి మాటలు.

యాదగిరిలేవబోయాడు, మళ్ళీబయట ప్రయత్నిద్దామని. ముసల్దాని కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు- 'రెండు నిమిషాల్లో తెస్త'

ముసల్ది వినిపించుకోలేదు.

'లీ.ల్లు.' అంటూనే కళ్ళు తేలవేసింది.

యాదగిరి బావురుమన్నాడు.

'అంత కంటే ఇంకేం చేస్తావులే' అంది అంతరాత్మ.

'సుందిర దేవుడా! అనికి నీల్లుపోని పాపంఇస్తే, మా అమ్మని తీస్కపోయినవ్' దేవుణ్ణి తిట్టాడు.

'అమ్మా, నెట్టంత కొడుకునుండి, నీకు నీల్లివ్వలేక పోయిన' దీనంగా రోదించాడు.

అల్చిచూచ్చింది.

చేతిలో ఏవేవో పొట్లాలున్నాయ్.

యాదగిరి ఏడుస్తున్నాడు,

అల్చివికి దుఃఖం ఆగలేదు.

'అత్తమ్మ, నీకిష్టంవని అల్లా అడుక్కొచ్చిననే. గివ్వుదెవలికివ్వనే గిది' ఏడుపు అంకించుకుంది.

'భగవంతుడుతప్ప ఎవ్వడు విన్పించుకోలేదు. వాళ్ళరోదన.

ముసల్దానికి చేయవలసిన పనన్నీ చేసాడు.

అతని మనసు వికలమైపోయింది.

ఆ సాయంత్రం చెరువుగట్టుమీద కూర్చున్నాడు.

'అమ్మకి, పోయేటప్పుడు నీల్లుకూడా ఇవ్వని పాపిస్టోణ్ణి, కనీగా తననుతాను తిట్టుకున్నాడు.

అలోచిస్తూ, ఏడుస్తూ కూర్చున్నాడు.

చీకటి పడిపోయింది.

ఇంటికి బయల్దేరాడు.

మసక చీకట్లో చెరువు గట్టుమీద నున్న చెట్లు స్మశానంలో జుట్టు విరగబోసుకొని నిలబడ్డ దయ్యాల్లా కనిపించాయి.

సరర్యాసంగా నడుస్తున్న యాదగిరికి రోడ్డుప్రక్కనే గుబురుగా ఉన్న పొదపై పునుంచి నవ్వులు, మాటలు వినిపించాయి. టక్కున ఆగిపోయాడతను.

'ఇయ్యాల నేనేం దందనేసిన ఎరకనా!' ఒకమగగొంతు.

'ఏం చేసినవ్' ఓ ఆడదాని స్వరం

'నెప్పయ్యా, నెప్పు' ఓ పిల్లవాడి గొంతు పరగగా విన్పించాయి యాదగిరికి.

యాదగిరి చెవులు దోరజెట్టుకొని విన్నాడు.

'నేను మూర్చల రోగంవున్నట్టునేసిన రెండు మూడు చోట్ల గట్ల నేసేవరకు ఐదు రూపాయలొచ్చినయ్.

అతరువాత గట్టిగా నవ్వులు వప్పట్లు విన్పించినయ్.

యాదగిరికి తన గుండెనెవ్వరో పిండి నట్లయింది.

అతను కొంచెం జరిగి గుబురులోకి తొంగిచూసాడు.

సందేహం లేదు. అవ్యక్తి మధ్యాహ్నం తన గుడిసెముందు పడిపోయిన వాడే. బ్రతుకు తెరువు కోసం ఆడిందా నాటకం.

కాని గుడిసే చేరుకునేదాకా అతని వెనుక ముసల్ది - వస్తూ 'లీ...ల్లు... లీ...ల్లు' అంటున్నట్టే అన్పించింది.

తనే ఆ ముసల్దాన్ని నిల్చివ్వకుండా కంపానని అతని హృదయం ఘోష పెడుతోంది.

గుబురులోకిదూరి అవ్యక్తిని ఏడా పెడా వాయించేద్దా మనుకున్నాడు.

కాని మానవత్వం అడ్డొచ్చింది.

'అని బతుకు తెరువు అన్ది' అని సర్ది చెప్పుకున్నాడు.

భయంతో అతను విడవగట్టుక పోయాడు.

చిక్కు చిక్కు మంటూ వెనక తిరిగి చూడకుండా గుడిసెలోకి వెళ్ళిపోయాడు యాదగిరి.

వీళ్లకు

అతని కొత్తవిని
కోపంగా నా బుర్రలో విసికి
తిమిరంచాలే నవ్వి
ఊరుకున్న పైకూన్సు
కేవలం
బుర్రలో రగుల్కొంటున్న
కొత్తని మంటలకే
కదిలిపోతుంటే
రేప్పొద్దున వీళ్లకు
సమాధులు కూడానా?

—సలంద్ర

"ఉదయంనాహృదయం"

(4వ పేజీ తరువాయి)

తున్నదట. శ్రీ రెడ్డిగారు సూక్ష్మాంశాన్ని కూడా ఎంతో సుందరంగా పేర్కొంటారు. గరుడచీమలను మరో రూపమెత్తిన మహర్షులుగా వర్ణిస్తారు.. నిర